# లోక్‌సత్తా పార్టీ

## గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల అథారిటీ

## అభ్యర్థులకు నియమావళి

తేదీ : 25-10-2007

**నామినేషన్‌లు :**

**ఎన్నికల్లో పోటీచేయు ప్రతి అభ్యర్థీ ఈ క్రింది విధానాలను పాటించాలి**

- అభ్యర్థి తప్పనిసరి పోటీ చేయు డివిజన్‌లో క్రియాశీల సభ్యత్వం తీసుకొని ఉండాలి.
- పోటీచేయు అభ్యర్థి తాను పోటీచేయు పదవి వివరాలు తెలిపే విధంగా తయారు చేసిన నామినేషన్ పత్రాన్ని/ చేతితో రాసిన పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేయాలి.
- పోటీ చేయు అభ్యర్థి తాను ఎలాంటి క్రిమినల్ నేరాల్లోలేను అని, నిర్ధేశించిన ప్రమాణ పత్రాన్ని సమర్పించాలి.
- నామినేషన్ ప్రతిపాదించే వ్యక్తి పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని ఉండాలి.
- ఒక క్రియాశీల సభ్యుడు ఒకే పదవికి ఇద్దర్ని ప్రతిపాదించకూడదు. ప్రతిపాదించే వ్యక్తి అదే పదవికి పోటీ చేయకూడదు.

**వివాద పరిష్కార విధానం :** నామినేషన్ వేసే సమయంలో గానీ, నామినేషన్ వేయదలచిన వ్యక్తిగానీ ఏదైనా వివాదాలు తలెత్తినప్పుడు వాటి పరిష్కారానికి గ్రేటర్‌హైదరాబాద్ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలి.

**ప్రచారం :**

- సభ్యుల జాబితాను రూ. 25/- అందజేసి అభ్యర్థులు పొందవచ్చు
- అభ్యర్థులు క్రింది తెలిపిన రీతిలో ప్రచారం చేసుకోవచ్చును
  - ♦ ఓటరు పేరు, జాబితాల వరుస నెంబరు, పోలింగ్ కేంద్రం వివరాలను తెలిపే 'పోల్ - చీటీ' లను పంపిణీ
  - ♦ కరపత్రాలు - పోటీచేసే ఇతర అభ్యర్థులపై ఎలాంటి వ్యతిరేక ప్రచారం చేయకూడదు
  - ♦ నమూనా బ్యాలట్ పత్రాలు
  - ♦ సభ్యులను సేకరించడానికి వ్యక్తిగత వాహనాలను వినియోగించరాదు
  - ♦ ప్రచారం కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తిని దుర్వినియోగం చేయకూడదు (పోస్టర్‌లు, గోడలమీద వ్రాతలు లాంటివి)
  - ♦ ఎన్నిక జరుగుతున్న సమయంలో అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ప్రచారం చేయకూడదు.
  - ♦ ప్రచారంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మైకులు, లౌడ్ స్పీకర్‌లు ఉపయోగించరాదు.

**ఏజెంట్‌లు :**

- ఇద్దరు పోలింగ్ ఏజెంట్లను, ఒక కౌంటింగ్ ఏజెంట్‌ను పోటీచేసే అభ్యర్థులు నియమించుకోవచ్చు
- పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు తప్పనిసరిగా లోక్‌సత్తా పార్టీ సభ్యులై ఉండాలి.

**బ్యాలెట్ పేపర్ :**

- అభ్యర్థుల తుదిజాబితా నిర్ణయమైన తరువాత బ్యాలట్ నమూనాను ఎలక్షన్ అథారిటీ నుండి అభ్యర్థులు స్వీకరించవచ్చు
- తెలుగు అక్షర క్రమంలో పేర్లు, ప్రాధాన్యత ఓటు పద్ధతికి అనుగుణంగా బ్యాలట్ పేపర్ ఉంటుంది.
- ఓటర్లు అందరూ ఎదో ఒక విధమైన ఫొటో గుర్తింపు కార్డును చూపించాలి.

**మెంబర్/ ఓటర్ :**

- ఓటు వేయడానికి ఏదైనా ఒక ఫొటో ఐడెంటిటి కార్డు తప్పనిసరిగా కావలెను
- **వివాద పరిష్కార విధానం** : ఓటు వేసే సమయంలో ఏదైనా వివాదాలు తలెత్తినచో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసుకోవాలి.

**లెక్కింపు :**

- ఓట్ల లెక్కింపు ఆయా పోలింగ్ కేంద్రాలలోనే ఎస్.టి.వి పద్ధతిలో జరుగుతుంది.